ChimataMusic.com
Patha Patala Parnasala

# రేపు ఎంతో తీయనిదీ.. నేటికన్నా కమ్మనిదీ

చిత్రం: గాజుల కిష్టయ్య (1975)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: కె.వి.మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

రేపు వస్తానన్నావు.. ఈ మాపు ఎక్కడ ఉంటావు

నీ కళ్ళలోనే తెల్లవార్లూ కాపురముంటాను.. రేపటికొస్తాను

రేపు ఎంతో తీయనిదీ.. నేటికన్నా కమ్మనిదీ

మాపు వచ్చే కలలకు రూపు రేపులోనే ఉన్నదీ

ChimataMusic.com
Patha Patala Parnasala

రేపు ఎంతో తీయనిదీ.. నేటికన్నా కమ్మనిదీ

మాపు వచ్చే కలలకు రూపు రేపులోనే ఉన్నదీ

రేపు ఎంతో తీయనిదీ..

నేటికన్నా కమ్మనిదీ

చరణం 1:

నిన్న ఆశలు నేడు తొడిగిన మొగ్గలౌతాయి

నేటి మొగ్గలు రేపు విరిసిన పువ్వులౌతాయి

నిన్న ఆశలు నేడు తొడిగిన మొగ్గలౌతాయి

నేటి మొగ్గలు రేపు విరిసిన పువ్వులౌతాయి

కొత్త కొత్త సోయగాలు కునుకు తీస్తూ ఉంటాయి

మెత్త మెత్తగ కౌగిలిస్తే మేలుకుంటాయి.. హాయ్.. మిడిసిపడతాయి

హ.. ఓ

హ.. ఓ

రేపు ఎంతో తీయనిదీ..

నేటికన్నా కమ్మనిదీ

మాపు వచ్చే కలలకు రూపు రేపులోనే ఉన్నదీ

రేపు ఎంతో తీయనిదీ..

నేటికన్నా కమ్మనిదీ

<u>చరణం 2:</u>

ముసుగు తీయని తామరల్లే నీవు ఉంటావు

ముసురు వీడిన సూర్యుడల్లే నీవు వస్తావు

ChimataMusic.com
Patha Patala Parnasala

ముసుగు తీయని తామరల్లే నీవు ఉంటావు

ముసురు వీడిన సూర్యుడల్లే నీవు వస్తావు

రేకు రేకు గడియ తీసి.. లేత వయసు తలుపు తెరచి

రేపు వడిలో రకరకాల రుచులు చూస్తాము.. తెలుసుకుందాము

హ.. హ..

హ.. హ..

రేపు ఎంతో తీయనిదీ..

నేటికన్నా కమ్మనిదీ

మాపు వచ్చే కలలకు రూపు రేపులోనే ఉన్నదీ